నమస్తే తెలంగాణ
నాగర్‌కర్నూల్
3 | మహబూబ్‌నగర్, గురువారం 24 ఏప్రిల్ 2025 | NAGARKURNOOL

కొర్రీలతో కోతలు!

సాగు చేయని భూములకు రైతుభరోసా కట్

- కర్షకులకు చావు కబురు చల్లగా చెబుతున్న వ్యవసాయాధికారులు
- సాయం ఎగనామంపై రైతుల్లో ఆవేదన
- నమ్మి ఓట్లేస్తే నిలువునా ముంచిందని రేవంత్ సర్కారుపై తీవ్ర ఆగ్రహం

''వెల్దండ మండలం కొట్ర రెవెన్యూ గ్రామ సరిహద్దులోని శ్రేయకు రెండెకరాల భూమి ఉన్నది. ప్రభుత్వం నాలుగు ఎకరాల వరకు రైతు భరోసా డబ్బులను రైతు ఖాతాలలో జమ చేశామని ప్రకటనల నేపథ్యంలో తనకు బ్యాంకు నుంచి మెసేజ్ రాలేదేమోనన్న ఉద్దేశంతో వెళ్లి బ్యాంక్ అధికారులను వాకబు చేసింది. రైతు భరోసా డబ్బులు జమకాలేదని తెలుసుకున్నది. వెంటనే అక్కడ నుంచి నేరుగా వ్యవసాయాధికారిని కలిసి రైతుభరోసా సాయం అందలేదని వారి దృష్టికి తీసుకెళ్లింది. దీంతో వ్యవసాయాధికారి తన వద్ద ఉన్న సైట్‌లో చెక్ చేశాడు. విషయం ఏమిటంటే సదరు భూమిలో పంట సాగు చేయలేదు.. అందుకే ప్రభుత్వం పంట పెట్టుబడి సాయం ఇవ్వలేదని చావుకబురు చల్లగా చెప్పాడు. ఐదారేండ్లుగా పంట సాగుచేస్తున్నాం. పంట దిగుబడి రావడం లేదనే ఈ ఏడాది పంట సాగు చేయలేదు. పెట్టుబడి సాయం ఇవ్వడం చాతకాక రైతుభరోసాకు ఎగనామం పెట్టారని ఆమె గొనుక్కుంటూ వెళ్లిపోయింది.'' ఇది కేవలం శ్రేయకు జరిగిన అన్యాయమే కాదు.. ఇలాంటి బాధిత రైతులు ఎందరో ఉన్నారు.

చాలా మంది రైతులకు కోత..

కల్వకుర్తి, ఏప్రిల్ 23 : నాలుగెక రాల వరకు రైతు భరోసా ఇచ్చామని ప్రభుత్వం చెబుతుండగా.. చాలా మంది రైతులు మాకు ఎకరానికి మాత్రమే వచ్చింది.. రెండెక రాలకు మాత్రమే వచ్చింది.. అంటూ ఆవేదన చెందుతు న్నారు. వ్యవ సాయాధి కారుల వద్దకు వెళ్తే అసలు విషయం అర్థమ వుతుంది. నాలు గె క రాల రైతు రెండెక రాల్లో మాత్రమే పంట సాగు చేస్తే రెండెక రాలకు మాత్రమే రైతు భరోసా వచ్చింది. సాగుచేయని మిగితా రెండెక రాలకు సాయం ఇవ్వలేదు. సాగు చేయకుంటే రైతు భరోసా ఇవ్వమనడంలో చాలా తిర కాసు ఉన్నది. ఉదా హ ణగా 216 సర్వే నెంబర్‌లో 18ఎక రాల భూమి ఆరు గు రైతుల పేరుపై ఉన్నది. ఎవరో ఒక రైతు పంట వేయకుంటే ఈ సర్వే నెంబర్‌లోని మిగితా రైతులు ఏ దిశన పంట వేసుకు న్నా డనే విషయం వ్యవసా యాధికారులకు అర్థంగాక మొత్తం భూమి పడా వ్‌లో ఉన్నదని రాస్తున్నారు. దీంతో ఆరుగురికి భరోసా అంద లేదని ఆందో ళ చెందుతున్నారు.

తలలు పట్టుకుంటున్న వ్యవసాయాధికారులు

గ్రామాలలో పనిచేసే వ్యవ సాయవిస్తరణా ధికారులు రైతులు వేసిన పంటలకు సంబంధించిన సమా చారాన్ని ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేస్తుం టారు. ఏ రైతు ఎన్ని ఎక రాల్లో ఏ ఏ పంటలు వేశాడు.. అనే విషయాన్ని ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేస్తుం టారు. రైతులను అడగటం లేదా క్షేత్ర పర్యటన చేసి వివ రాలు నమోదు చేసుకుంటారు. కొంత సమాచారం అటుఇ టైనా పెద్ద ఇబ్బంది ఏమి ఉండదు. ప్రతి సంవత్సరం మాదిరి గానే ఈ సంవత్సరం కూడా ఏఈవోలు అదే విధంగా సమా చా రాన్ని నమోదు చేసుకు న్నారు. ఇదే కొందరు రైతులకు రైతు భరోసా రాకుండా చేసింది. చాలా మంది రైతుల పొలాలు పడా వ్లో ఉన్నట్లు రికార్డులలో నమోదు చేశారు. దీం తో రైతు భరోసా రాని చాలా మంది కర్షకులు వ్యవ సా యాధికారుల కార్యాల యాల చుట్టూ చెప్పు ల రోలా ప్రద క్షిణలు చేస్తూ తమకు ఎందు కు రైతు భరోసా రాలేదని అధికారు లను నిలదీస్తున్నారు. దీంతో అ ధికారులు తలలు బాదు కుంటున్నారు.

'ఎంకి పెళ్లి సుబ్బి చావుకు వచ్చినట్లు' అధి కారుల పరిస్థితి తయా రైంది.

సాగుకు యోగ్యం కాని భూములకు కోత..

రైతుబంధు పేరును రైతుభరో సాగా మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని ప్రగల్భాలు పలి కింది. అధికారంలోకి రాగానే గరిష్ఠంగా ఎన్ని ఎక రాలకు రైతు భరోసా ఇవ్వాలనే అంశంపై మంత్రులతో కమిటీ వేసింది. కమిటీ పుణ్యమాని వానకా లానికి రైతు భరోసా ఎగ్గొట్టింది. మల్ల గుల్లాలు పడి గరిష్ఠం అంటూ ఏమీలేదు.. సాగుకు యో గ్యం కాని భూములకు(వెంచర్లు, గుట్టలు, ఫ్రాల్టీపాం) రైతు భరోసా ఇవ్వమని ప్రభుత్వం ప్రకటించింది. ముఖ్యమంత్రి, మంత్రులు కూడా పలు సంద ర్భాల్లో ఇదే విషయాన్ని ప్రస్తా వించారు. కాకపోతే భరోసా నిబంధనల్లో మాత్రం సాగుచేయని భూములకు వర్తించదన్న నిబం ధను ఉంచారు. ఎలా గంటే సిగరేట్ డబ్బాపైన పొగాకు తాగడం ఆరోగ్యానికి హానికరమన్న చిన్న అక్షరాలతో ముద్రించినట్లు.

రైతులు భూమి మొత్తం ఒకేసారి సాగు చేయరు

సాధార ణంగా రైతులు తమకు ఉన్న వ్యవ సాయభూమిని ఒకే సారి సాగు చేయడన్నది జగమెరిగిన సత్యం. ఉదాహరణగా రైతుకు 6 ఎక రాల వ్యవసాయ పొలం ఉంటే.. మూడెక రాల్లో ఒక పంట, మరో మూడెక రాల్లో మరోపంట సాగు చేస్తాడు. లేదా మూడెకరాల్లో ఒక పంట సాగు చేసి, మూడెక రాలను పడావు ఉంచుతాడు. వచ్చే పంటకు పడావు ఉన్న భూమిని సాగు చేస్తాడు. వెంట వెంట పంటలే సాగు చేస్తే దిగుబడి రాదనే ఉద్దేశంతో ఇలా చేస్తారు. కేవలం సాగు చేసిన పొలానికి రైతు భ రోసా ఇస్తే.. ప్రభుత్వం ఇచ్చే రైతు పెట్టే పెట్టుబడికి ఏమూలకు సరిపోదని రైతు సంఘ నాయకులు అంటున్నారు.

ఎకరా వరికి ఖర్చు రూ.25 వేలకుపైనే..

ఏ పంట సాగు చేసినా ఎక రానికి తక్కువ తక్కువలో రూ.25 వేలకు పైగానే ఖర్చు అవుతున్నది. వరి విషయానికి వస్తే నాట డానికి రూ.6 నుంచి రూ.7 వేలు.. కోయడానికి రూ.3 వేలకు పైగానే.. కలుపు తీయడానికి రూ.2 వేలకు పైగానే.. కరిగెట చే యడానికి దాదాపుగా రూ.6 నుంచి రూ.7 వేల వరకు.. ఎరు వుల బస్తాలు రూ.6 వేల నుంచి రూ.8 వేలు..పిచికారి మ ందు లు రూ.3 వేలకుపై ఖర్చు అవుతున్నది. వాణిజ్య పంటలకు అయితే ఈ ఖర్చు మరింత పెరుగుతున్నది. ప్రభుత్వం భరోసా కింద ఇస్తుంది కేవలం రూ.6 వేలే.. అది కూడా సాగు చేస్తేనే.

కేసీఆర్ ప్రభుత్వం ఇదంతా ఆలోచించి..

కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు పథకం గురించి తీవ్రంగా ఆలోచించి రైతులకు కాస్తంతైనా అండగా ఉండేందుకు సాహసో పేత మైన నిర్ణయం తీసుకున్నది. రైతుకు ఎన్ని ఎకరాల వ్యవ సాయపొలం ఉంటే అన్ని ఎక రాలకు రైతు బంధు వేయాలని నిర్ణయం తీసుకొని క్రమం తప్పకుండా వారి ఖాతాలలో జమచేసింది. సాయం పూర్తి స్థాయిలో రావ డంతో రైతులకు పెట్టుబడులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదు. కోతలు, కొర్రీలు లేక పోవడంతో రైతుబంధు వస్తాదా? రాదా? అన్న అలోచన కూడా రైతులకు వచ్చేది కాదు. కాంగ్రెస్ ప్ర భు త్వం అధికారంలోకి వచ్చాక రైతు భోసా వస్తాదా..? రాదా? అన్న అనుమానం ప్రతి రోజు కలు గుతున్నది. ఎప్పుడు ఏం కొర్రీలు పెట్టి ఎగ్గొ డతారనే భయం రైతుల్లో వ్యక్తమ వుతున్నది.

రైతుభరోసా నిబంధనలపై..

సాగు చేయకుంటే రైతు భోసా రాక పోవ డంతో రైతుల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమ వుతున్నది. ఎన్నికల ముందు ఎందుకు ఈ నిబం ధ గురించి చెప్పలేదని రైతులు ప్రశ్నిస్తు న్నారు. 'ఏరు దాటకు ముందు ఓడ మల్లన్న.. ఏరు దాటాక బోడ మల్లన్న'.. అన్నట్లు రైతుల పరిస్థితి తయా రైదని ఆవేదన చెందుతు న్నారు. పాలిచ్చే బర్రెను వదులు కొని తన్నే దున్న పోతును తెచ్చుకున్నట్లు తమ పరిస్థితి తయా రైదని రైతులు వాపోతు న్నారు. రుణమాఫీ బాటలోనే రైతు భరో సాను తీసుకెళ్తు న్నారని రుణమాఫీ లాగే రైతు భరోసా కూడా మమ అనిపిస్తారని రేవంత్ సర్కార్‌పై అన్న దాతలు దుమ్మెత్తి పోస్తున్నారు.

నాగర్‌కర్నూల్ జిల్లాలో..

నాగర్‌కర్నూల్ జిల్లాలో 3,22,724 మంది రైతులు వ్యవ సాయం చేస్తు న్నారు. వీరి ఆధీనంలో 7,59,793 భూమి ఉన్నది. గత కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు పథకం ద్వారా పెట్టుబడి సాయంగా ఎకరాకు రూ.5 వేల చొప్పున యాసంగికి రూ.379.90 కోట్లు, వానకా లానికి రూ.379.90 కోట్లు రైతుల ఖాతాలలో క్రమం తప్పకుండా జమ చేసేది. ఎన్నికల సమ యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు డిక్లరేషన్ అమలు చేస్తామని, పెట్టుబడి సాయంగా రైతుభరోసా కింద ఎక రానికి రూ.15 వేలు ఇస్తామని ప్రకటించింది. తీరా అధికారంలోకి వచ్చాక రైతు భరోసా అమలు కోసం కమిటీలు వేసింది. వీటిలో కాల యాప నలో వాన కాలం రైతు భరో సాకు మంగళం పాడింది. చివరకు యాసంగి నుంచి రూ.15 వేలు కాకుండా రూ.12వేలు ఇస్తా మని ప్రభుత్వం ప్రకటిం చింది. యాసంగికి ఎకరాకూ రూ.6 వేల చొప్పున జనవరి 26 రైతుల ఖాతాలలో వేస్తామని ప్రక టించింది. ఆ గడువుకు కూడా మూడే నెలలు కావస్తున్నది. విషయానికొస్తే జిల్లాలో యాసంగికి రైతుల ఖాతాలలో రూ.6 చొప్పున రూ.455.87 కోట్లు ప్రభుత్వం జమ చేయాల్సి ఉన్నది. ప్రభుత్వం ఇప్పటి వరకు నాలుగెక రాల వరకు రైతుల ఖాతా లలో రైతు భోసా డబ్బులు జమచేశామని చెబుతున్నా 4 ఎక రాల వరకు భూమి ఉన్న చాలా మంది రైతు ఖాతాలలో డబ్బులు కాలేదని తెలు సుతన్నది. దీనికి ప్రధాన కారణం ఏమిటంటే.. సాగుచేయని పొలాలకు రైతుభరోసా డబ్బులు వేయలేదని తెలు స్తున్నది. చా లా చోట్ల వ్యవ సాయాధికారులు, క్షేత్ర పర్యటన చేయకుండా కేవలం రైతులు ఇచ్చిన సమా చారంతో పంటల వివరాలు రికార్డులలో నమోదు చేశారు. చాలా మంది రైతుల పొలా లలో పంటలు సాగు చేయలేదని రికార్డులలో నమోదు చేశారు. ఇది ఇప్పుడు రైతులకు శాపంగా మారింది.

రుణమాఫీ బాటలోనే రైతు భరోసా..

రుణమాఫీ విషయంలో కూడా ఇలా తిప్పి తిప్పి మాట్లా డి ముఖ్యమంత్రి, మంత్రులు రకరకాల జిమ్మిక్కులు చేశారని, చివరకు రుణమాఫీకి మంగ ళం పాడారని రైతులు అంటున్నారు. ఇప్పుడు అదే బాటలో రైతు భరోసా కూడా పయని స్తుందనే అనుమానాలను వ్యక్తం చేస్తు న్నారు. రైతు భరో సాకు ఆఖరి గడువు జనవరి 26 తేదీ గడిచి పోయి 80 రోజులు కావ స్తున్నదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఇంతలోనే సాగుచేయని భూములకు రైతు భరోసా వేయడం లేదని అధికా రులు చెబుతుం డంతో.. ఇక రైతు భరో సాకు కొర్రీల గ్రహణం పట్టినట్టేనని రైతులు వాపోతు న్నారు.

రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం

- కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

కోసి, ఏప్రిల్ 23 : వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈనెల 27న నిర్వహించే బీఆర్ ఎస్ రజతో త్సవ సభకు భారీగా తరలుదాం.. కార్యక్ర మాన్ని విజయవంతం చేద్దామని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. బుధవారం గుండుమాల్ మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తలతో సన్నా హక సమావేశం నిర్వహించారు. ముందుగా కార్యక్ర మానికి సంబంధించిన పోస్టర్‌ను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మా ట్లాడుతూ కేసీఆర్ ఆధ్వర్యంలో స్వరాష్ట్ర సాధన కోసం 14 ఏండ్ల పాటు అలు పెరు గని పోరాటం చేసిన పార్టీ బీఆర్ఎస్ అన్నారు. స్వరాష్ట్రం ఏర్పడిన అనంతరం కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపి దేశానికే రోల్ మోడల్‌గా నిలిపారని గుర్తు చేశారు. ఈ నెల 27న ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ తెలంగాణ ప్రజలకు దిశానిర్దేశం చేస్తే అవ కాశం ఉన్నం దున మండలం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో కోస్గి, గుండుమాల్ మండలాలకు చెందిన మండల నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

రజతోత్సవసభ పోస్టర్ విడుదల చేస్తున్న మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

వరంగల్‌కు తరలుదాం

- బీఆర్ఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్

రేవల్లి, ఏప్రిల్ 23 : వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో ఈనెల 27న నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వనపర్తి జిల్లా నుంచి భారీగా తరలివెళ్దామని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్ పిలుపు ని చ్చారు. బుధవారం ఆయన మండలకేంద్రంలో కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహిం చా రు. ముందుగా కార్యక్రమానికి సం బం ధించిన పోస్టర్‌ను మండల నాయ కులతో కలిసి విడుదల చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ సభకు వనపర్తి జిల్లా నుంచి పెద్ద ఎత్తున తరలి రావాలని, అందుకు సంబంధించి ఏర్పాట్లు కూడా పూర్తి చేశామన్నారు. వరం గల్‌కు తరలి వెళ్లే కార్యకర్తల కోసం అక్కడక్కడ భోజనాలు కూడా సిద్ధం చేశామని ఆయన వివ రిం చారు. కార్యక్రమంలో జిల్లా గొర్రెల కాపరుల సంఘం మాజీ అధ్యక్షులు కురుమూర్తియాదవ్, మార్కెఫెడ్ స్టేట్ డైరెక్టర్ విజయకు మార్, మాజీ ఎంపీపీ బంకల సేనాపతి, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ శ్రీశైలం యాదవ్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండీ ఖాజా, నాయ కులు శివ రారెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటస్వామి, బాల స్వామి, కురుమయ్య, కృష్ణయ్య, రాంచం ద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

రేవల్లిలో మాట్లాడుతున్న గట్టుయాదవ్

బీఆర్ఎస్ సభను సక్సెస్ చేయాలి

- కూలీలతో కలిసి పోస్టర్ ఆవిష్కరించిన పార్టీ నేతలు

వరంగల్ జిల్లాలో జరిగే బీఆర్ఎస్ సభను సక్సెస్ చేయడానికి పార్టీశ్రేణులు సమాయత్తమవుతున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ అచ్చంపేట నియో జకవర్గ యూత్ అధ్యక్షుడు కొర్ర వంశీనా యక్, పార్టీ నాయకులు ఆధ్వర్యంలో చేదురు బాబి తండా, కొర్ర తండా, దుబ్బతండా, ఐనోల్, శివారు తండా, కాన్యతండా, సింగారం పెద్ద తండాలో ఉపాధి కూలీలతో కలిసి సభ పోస్టర్లను ఆవిష్కరించారు. బీఆర్ఎస్ సభకు స్వచ్ఛందంగా తర లెత్తామని చెప్పారు. – అచ్చంపేట టౌన్, ఏప్రిల్ 23

26న జెండా పండుగ నిర్వహించాలి

- మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

జడ్చర్ల, ఏప్రిల్ 23 : బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జడ్చర్ల నియో జకవర్గం లో ఈనెల 26న గులాబీ జెండా పండుగను నిర్వహిం చాలని మాజీ మంత్రి, మహబూ బ్‌నగర్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి పార్టీ శ్రేణులకు బుధవారం ప్రక టనలో పిలుపు నిచ్చారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ నెల 26న ఉదయం 8గం ట లకు అన్ని మండలాలు, గ్రామాలు, పట్టణాల్లో బీఆర్ఎస్ జెండాను ఎగురవేయాలని సూచిం చారు. కార్యక్ర మాల్లో బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

తాగునీటి సమస్య రానీయొద్దు

- ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయండి
- ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి
- ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమావేశం

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి

అలం పుల్, ఏప్రిల్ 23 : గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా, ముందస్తు చర్యలు చేప ట్టాలని అలం పుల్ ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, ఇంట్రా, వాటర్‌గ్రిడ్ అధికారులతో సమీక్షా సమా వేశం నిర్వహిం చారు. ముందుగా వారు నదుల్లో ఉన్న నీటి నిల్వలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకు న్నారు. అనంతరం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మాట్లాడుతూ తాగునీటి సమస్య ఉన్న గ్రామాల్లో ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించాలని, ఎట్టి పరిస్థితుల్లో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బం దులు పడే పరిస్థితి రానీయొద్దని ఆదేశించారు. సాధారణ రోజుల్లో నీటి సమస్య ఎదుర్కునే గ్రామాలపై దృష్టి పెట్టి మరి ముఖ్యంగా వేసవిలో ఆ సమస్యలు తలె త్తకుండా చూడాల న్నారు. రానురాను నదుల్లో నీటి నిల్వలు తగ్గుతున్న నేపథ్యంలో ముందస్తుగా ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి పెట్టాలని సూచిం చారు. నదుల్లో నీరు డెడ్ స్టోరేజికి చేరుకున్న సంద ర్భాల్లో ఎక్కువ కలుషితం అయ్యే అవకాశం ఉందని, ప్రత్యేక దృష్టి పెట్టి నీటిని శుద్ధి చేసేం దుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు నీరు అందిం చడంలో నిర్లక్ష్యం వద్దని ఎలాంటి అవరోధాలు ఎదురైనా పరిష్కరించే ప్రయత్నం చేయం డి, మీ పరిధిలో కాక పోతే మా దృష్టికి తీసుకు రావాలని అధికారులకు సూచిం చారు. కార్యక్రమంలో అధి కారులు మిషన్ భగీరథ వాటర్ గ్రిడ్ వెంక టమ ణ, శ్రీధర్‌రెడ్డి, పరమేశ్వరి, డీఈఈలు, ఏఈలు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా మహిళ మృతి

కొత్త కోట, ఏప్రిల్ 23 : ఓ మహిళ అనుమా నాస్పదస్థితిలో మృతి చెందిన ఘటన కొత్త కోట మండలంలోని కానాయపల్లి గ్రామంలో బుధ వారం చోటుచేసుకున్నది. కుటుంబ సభ్యులు, ఎస్సై ఆనంద్ తెలిపిన వివ రాల ప్రకారం పెద్ద గూడెం గ్రామానికి చెందిన నల బోతుల చెన్న మ్మ, కుర్మయ్య దంపతుల కుమార్తె అయిన బా లమణి(24)ని 11 ఏండ్ల కిందట కోడేరు మం డలం రాజాపూర్ గ్రామానికి చెందిన మధు అనే వ్యక్తితో వివాహం చేయగా పెళ్లైన రెండేళ్లకే బాల మణి భర్త మృతి చెంద డంతో అప్పటి నుంచి తల్లి దండ్రుల వద్దనే ఉంటున్నది. ఆరేండ్ల కిందట కొత్త కోట మండలం కానా యపల్లి గ్రామానికి చెందిన బుచ్చిరెడ్డి మామిడి తోటలో పని చేయ డానికి నెలకు రూ.5వేల జీతానికి నియమిం చా రు. అప్పటి నుంచి ఆమె అక్కడే ఉండి తోట పనులు చేసేది, అప్పుడప్పుడు తల్లిదండ్రుల వ ద్దకు వెళ్లి వచ్చేది. అయితే మంగళవారం సా యంత్రం 6 గంటల సమ యంలో బుచ్చిరెడ్డి బాలమణి తల్లిదండ్రులకు ఫోన్ చేసి మీ కూతు రు చని పోయిందని, వచ్చి శవాన్ని తీసుకు వ్లం డని చెప్పారు. అయితే బాలమణి ఎలా చని పో యిందని తల్లిదండ్రులు బుచ్చిరెడ్డిని ఆరా తీయ గా సరైన సమా ధానం చెప్పడం లేదన్నారు. దీం తో తమ కూతురు మృతిపై తోట యజమానిపైనే అనుమానం ఉందని బుచ్చిరెడ్డిపై కేసు నమోదు చేసి విచారణ నిర్వహించి తమకు న్యాయం చే యాలని తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు పోలీసులు దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్సై వెల్ల డి చారు.

జడ్చర్లలో కొవ్వొత్తులర్యాలీ నిర్వహించిన దృశ్యం

జమ్ముకశ్మీర్‌లోని పహ ల్గాంలో ఉగ్రదాడిని ఉమ్మడి జిల్లా వాసులు తీవ్రంగా ఖండించారు. మృతి చెందిన వారికి నివాళుల ర్పించి మౌనం పాటిం చారు. కొవ్వొత్తులతో ర్యాలీలు నిర్వహించారు. హిందూవులే లక్ష్యంగా ఉగ్ర వాదులు దాడులు చేశారని ఆగ్రహం చెందారు.

రారెత్తిస్తున్న ఎండలు

- రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
- 11గంటల తర్వాత బయటకు వెళ్లాలంటే జంకుతున్న జనం
- ఏసీలు, కూలర్లకే పరిమితమవుతున్న వైనం

గద్వాలలో తలపై చీరకొంగు కప్పుకొని వెళ్తున్న మహిళలు

గద్వాల,ఏప్రిల్ 23 : జోగుళాంబ గద్వాల జిల్లాలో ఎండలు మండుతు న్నాయి. గత రెండు రోజులుగా జిల్లాలో ఉష్ణోగ్రతలు పెర గడంతో ప్రజ లు ఇబ్బం దులు పడుతు న్నారు. రెండు రోజులుగా విప రీతమైనా ఉక్కపోత తోపాటు వేడి గాలులు వీస్తుం డంతో జనం ఉక్కిరిబిక్కిర వుతు న్నారు. దీంతో ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావా లంటే భయపడుతు న్నారు. ఉదయం 11గం టల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఇండ్ల నుంచి ప్రజలు ఎక్కువగా బయటకు రావడం లేదు. ఎండ వేడిమి వడగాల్పుల వల్ల ప్రజలు వడ దెబ్బకు గురయ్యే అవ కాశం ఉందని వైద్యులు సూచిస్తు న్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కేంద్రం తో పాటు మండల కేంద్రాలు గ్రామాల్లో రహదారు లన్నీ జనం లేక బోసిపోతు న్నాయి. ఒక వేళ ప్రజ లు అత్యవసర వైప బయటకు వచ్చినా ఎండ తీవ్ర తను తట్టు కోవడానికి కొందరు గొడుగులు తీసు కొని బయటకు వస్తుండగా మహిళలు తమ చీర కొంగులను ఎండకు రక్షణగా తలకు చుట్టుకొని ఉ ప శమనం పొందుతు న్నారు. బుధవారం జోగు ళాంబ గద్వాల జిల్లా కేంద్రం, ఎర్రవల్లి, ఉండవెల్లి మండల కేంద్రంలో 41.0–29.0 ఉష్ణోగ్రత నమో దైంది. అలం పుల్‌లో అత్యధికంగా 42.6 ఉష్ణో గ్రత నమో దైంది. ఇటిక్యాల, మల్దకల్, మానవపా డులో 40డిగ్రీల ఉష్ణోగ్రతలు, అయిజ, ధరూర్, వడ్డేపల్లి, గట్టులో 39 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమో దైనట్లు అధికారులు వెల్లడించారు.

Colege Code : 54214
C.V. రామన్ జూనియర్ కళాశాల
నందిహిల్స్, వనపర్తి. / 8686002333 / 9010657875. GROUPS : MPC / BiPC / CEC / MEC E/M & T/M.
INTENSIVE JEE MAINS / NEET & EAMCET BATCHES
IPE-2025, FIRST YEAR, SECOND YEAR ఫలితాలలో STATE LEVEL MARKS తో విజయభేరి మ్రోగించిన మా విద్యార్థులు
Jr.MPC 467 Saniya 470 | Jr.MPC 465 E. Sravani 470
464 464 464 463 462 462 462
P.G. Thanushree, Y. Sukanya, V. Meghana, Srihansha, Ishwarya, Hemalatha, Akshaya
461 461 461 460 460 460 460 460
Kurumurthy, V. Lokesh, Amthul Soha, N. Srinivas, K. Anil, Madhu, Swathi, Hansika
400 పైగా మార్కులు సాధించిన మా విద్యార్థులు 137 మంది.
Jr. BiPC 435 Laxmi Narayana 440 | Jr. BiPC 431 Madhumohan Reddy 440 | Jr. BiPC 428 Suryavarshini 440
Jr. MEC 490 H. Nandhini 500 | Jr. MEC 485 Gnaneshwari 500 | Jr. CEC 435 R. Vaishnavi 500
DISTRICT RECORD 990 పైగా మార్కులు సాధించిన 8 మంది మా విద్యార్థులు
Sr.MPC 993 T. Charan Teja | 993 Arshiya
Sr.MPC 992 Radhika | 992 T.C. Akshaya | 992 Vishwateja
991 R. Sandhya | 990 K. Akshitha | 990 M. Thulasi
Sr.BiPC 998 R. Akshaya | 994 M.Mounika | 982 D. Swetha | 982 Navya | Sr.CEC 993 K.Venkat
900 పైగా మార్కులు సాధించిన మా విద్యార్థులు 160 మంది.

స్కాలర్స్ జూనియర్ కళాశాలలు
NEET / JEE ACADEMY
వనపర్తి 9949251256 / 9491484296 9885153952 / 9492759179
హైదరాబాద్ కార్పొరేట్ కళాశాలలో సుదీర్ఘ అనుభవం పొందిన అధ్యాపకులచే ఈ విద్యా సంవత్సరం (2025-26) నుండి NEET / JEE Long Term కోచింగ్ ప్రారంభించబడును. మరియు అదే కార్పొరేట్ లెక్చరర్స్‌చే Regular Inter + NEET, Regular Inter _ JEE కోచింగ్ నిర్వహించబడును.
I.P.E. March - 2025 Inter Bi.P.C & M.P.C లో రాష్ట్ర స్థాయి మార్కులతో పాటు Bi.P.C-I Yr & II Yr జిల్లా టాప్ మార్కులు సాధించిన స్కాలర్స్
Sr. BiPC 992 B.SHIRISHA 1000 HT.No.2554201490
Sr. MPC 992 B. SONY 1000 HT.No.2554201543
Jr. BiPC 436 T. SUSMITHA 440 HT.No.2554101148
Jr. MPC 465 K. NARMADA 470 HT.No.2554102397
BiPC 992 B. Shirisha | 991 P.Sravanthi | 990 Shaistha Taheniyath | 989 S. Hansika
MPC 992 B. Sony | 992 D. Raju
BiPC 436 Susmitha | 435 TejaHarini | 435 Alisha Shaji | 434 G .Sandya Rani | 433 B. Mahalaxmi | 432 R. Sravani Asma
MPC 465 K. Narmada | 463 K.Shirisha | 463 M. G.Geetha | 463 R. Pranavi | 463 K.Vijay Kumar
CEC 917 B. Sruthi